నేటి పార్లమెంట్ సమావేశానికి తరలిరండి

బచ్చన్నపేట, ఏప్రిల్ 9 : జనగామలోని ఉషోదయ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరగనున్న భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అధ్యక్షత వహిస్తారని, భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ హాజరవుతారని తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఆర్బీఎస్ కోఆర్డినేటర్లు, పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్యనేతలు, అనుబంధ సంఘాల బాధ్యులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

మాజీ ఎంపీపీ ఉప్పలయ్య మృతి

ఉప్పలయ్య(ఫైల్)

దేవరుప్పుల, ఏప్రిల్ 9: మాజీ ఎంపీపీ కోతి ఉప్పలయ్య(65) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. కోలుకొండ గ్రామానికి చెందిన ఆయన గతంలో పీసీసీ కార్యదర్శి, కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, చినమడూరు పీఏసీఎస్ చైర్మన్‌గా పని చేశారు. పొన్నాల లక్ష్మయ్యకు సన్నిహితుడిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. కొన్నేళ్లుగా మెదడుకు సంబంధించిన వ్యాధితో చికిత్సపొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందారు. కన్న పరుశరాములు, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఉప్పల సురేష్‌బాబు, తాజా అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, బీఆర్ఎస్ మండల నాయకులు కోతి ప్రవీణ్, కోలుకొండ మాజీ సర్పంచ్ కూర్నాల రవి, కాంగ్రెస్ మండల నాయకులు కాసారపు ధర్మారెడ్డి, సోమయ్య సంతాపం తెలిపారు.

హుండీ పగులగొట్టి నగదు అపహరణ

దేవాలయంలో పగులగొట్టిన హుండీ

నర్సింహులపేట, ఏప్రిల్ 9: ఆలయంలోని హుండీని పగులగొట్టి నగదు అపహరించిన ఘటన మండలంలో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని పెద్దనాగారం స్టేజీ గ్రామ పంచాయతీలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోకి చొరబడి, హుండీని పగులగొట్టి సుమారు రూ.10వేల నగదును అపహరించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

జనగామలోని రామలింగేశ్వర ఆలయంలో పంచాంగాన్ని పఠిస్తున్న పండితులు

జనగామలోని ఉమామహేశ్వర ఆలయంలో ఉగాది వేడుకలు

బచ్చన్నపేట: పోచన్నపేటలో పంచాంగ శ్రవణం చేస్తున్న ప్రజలు

ఘనంగా ఉగాది వేడుకలు

- జిల్లా వ్యాప్తంగా సంబురంగా తెలుగు సంవత్సరాది
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణ కార్యక్రమాలు

జనగామ రూరల్: సిద్దెంకిలో బీరప్పకు బోనం సమర్పిస్తున్న గొల్లకురుమలు

జనగామ, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): ఉగాది పండుగను మంగళవారం ప్రజలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. క్రోధి నామ సంవత్సరాదిని సంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకున్నారు. ఇంటింటా మామిడి తోరణాలు కట్టి, కొత్త కుండలో షడ్రుచులతో కూడిన పచ్చడి చేసి, ఇష్టదైవాలకు ప్రత్యేక పూజలు చేశారు. రాశి ఫలాలను వేదపండితులు, బ్రాహ్మణుల వద్దకు వెళ్లి తెలుసుకున్నారు. ప్రజలు ఈసారి ఆనందోత్సాహాల నడుమ బచ్చాలు తిని, పచ్చడి తాగారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు జరగ్గా, పంచాంగం వినేందుకు వచ్చిన ప్రముఖ ఆలయాలు భక్తులతో పోటెత్తాయి.

జనగామ రామలింగేశ్వరస్వామి ఆలయంలో..

జనగామ పట్టణంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో చైర్మన్ రామిని రాజేశ్వర్ అధ్యక్షతన మంగళవారం పంచాంగ శ్రవణ కార్యక్రమం మేళ్లచెరువు అప్పయ్యశాస్త్రి, ప్రసాద్ శర్మ నిర్వహించారు. దేవస్థానం ఉపాధ్యక్షుడు మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, కోశాధికారి అయిత శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ గంగరబోయిన మల్లేశ్, సభ్యులు పుల్లూరు శ్రీనివాస్, అల్లాడి ప్రభాకర్, రామిని శ్రీనివాస్, నాగబండి రవీందర్, లగిశెట్టి వీరలింగం, సోమయ్య, మారం శ్రీనివాస్, బుద్ధ రమేశ్, కాసం సురేశ్ పాల్గొన్నారు.

గుండ్ల ఉమామహేశ్వర ఆలయంలో..

గుండ్లగడ్డ ఉమామహేశ్వర ఆలయంలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత ఉమామహేశ్వరస్వామికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరీదేవి అమ్మవారికి చతుష్షష్టి పూజలు, లక్ష్మీ గణపతి స్వామివారికి అభిషేకాలు చేశారు. సాయంత్రం పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆలయ అర్చకుడు రాజేశ్ భార్గవ, ఆలయ కమిటీ సభ్యుడు చుంచు శ్రీకాంత్, భక్తులు స్వాతి, పార్వతి, చారి, శేఖర్ పాల్గొన్నారు.

మల్లికార్జున ఆలయంలో గొల్లకురుమల పూజలు

జనగామ రూరల్ : గొల్లకురుమలు మల్లికార్జున స్వామి ఆలయంలో బోనం సమర్పించి, అక్కడే కొత్త పచ్చడి చేసి స్వామివారికి సమర్పించి భక్తులకు పంపిణీ చేశారు. మండల ప్రజలకు ఎంపీపీ మేకల కళింగరాజు, మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, మండల మాజీ సర్పంచుల, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బొల్లం శారద, బండ లక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరి గౌడ్, రైతుబంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బూరెడ్డి ప్రమోద్‌రెడ్డి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు చినబోయిన రేఖ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

బచ్చన్నపేట: మండల కేంద్రంలో శివాలయంలో కృష్ణశర్మ పంచాంగ పఠనం చేశారు. పోచన్నపేటలో గ్రామస్తుల సమక్షంలో పంచాంగం చదివి వినిపించారు. గ్రామ పెద్దలు, ఆయా పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: మండలంలోని మహాదేవస్వామి ఆలయంలో పిండిప్రోలు శ్రీనివాస్‌తో గ్రామస్తులు పంచాంగాన్ని చెప్పించుకున్నారు. కొత్త సాలుకు నాంది పలికారు. మహాదేవస్వామి ఆలయ చైర్మన్ కూరెళ్లి ఉపేందర్, నాయకులు యాదరాములు, పోరెడ్డి రాఘవరెడ్డి, ఇమ్మడిశెట్టి నాగేశ్, దుబ్బాక నాగేశ్, లక్ష్మిపతి, కరుణాకర్, బాలరాజు, అంబాల వెంకటయ్య పాల్గొన్నారు.

నర్మెట: నర్మెట, వెల్దండ, మచ్చుపహాడ్ ఆంజనేయస్వామి ఆలయాల్లో, హన్మంతాపూర్ చావడి వద్ద వేదపండితులు పంచాంగాన్ని పఠించగా ప్రజలు రాశి ఫలాలు శ్రద్ధగా విన్నారు. హన్మంతాపూర్‌లో పంచాంగ శ్రవణ కార్యక్రమంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ పాల్గొన్నారు.

లింగాలఘనపురం: మండల కేంద్రంలో పూజారి అవ్వారు ఉమారాధశర్మ పంచాంగాన్ని పఠించారు. నాయకులు కేమిడి వెంకటేశ్, కేమిడి భిక్షపతి, గట్టగల్ల యాదయ్య, బెజ్జం ఆంజనేయులు, నీలం మోహన్, కొడితాల శేకర్‌కుమార్, పుల్కరం నాగరాజు, కమ్మరి బాబు, జాగిళ్లపురం ఉప్పలయ్య, బోయిని జంపయ్య, గంగదేవి లక్ష్మయ్య, గట్టగల్ల రాములు, కడకంచి రవి, చెన్నూరి మల్లేశ్, కారోబార్ బోయిని సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

దేవరుప్పుల: తొర్రూరు క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి నేతృత్వంలో ఉగాది వేడుకల్లో జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డితోపాటు మండల నాయకులు పాల్గొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం, బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేశ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఇనుమలు నాగరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్, పార్టీ మండల నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండు కృష్ణ, బోనగిరి యాకస్వామి, రెడ్డిరాజుల రమేశ్, పులిగిల్ల వెంకన్న, రవి ఉన్నారు. కాగా మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో ఉగాది పంచాంగ శ్రవణం జరిగింది. అర్చకుడు పెద్దాపురం వేంకటేశ్వర శర్మ ఏర్పాట్లు చేయగా గ్రామపురోహితుడు ఉప్పల రమేశ్‌శర్మ రాశి ఫలాలను ప్రజలకు వివరించారు.

జఫర్‌గఢ్ : మండలంలోని జఫర్‌గఢ్, వడ్లెగూడెం, హిమ్మత్‌నగర్, కూనూరు, ఓబులాపూర్ తదితర గ్రామాల్లో పంచాంగాన్ని పఠించగా, ప్రజలు తెలుసుకున్నారు. జఫర్‌గఢ్, హిమ్మత్‌నగర్ గ్రామాల్లో పంచాంగ పఠన కార్యక్రమాల్లో పురోహితులు ఎల్లంబట్ల శశిధర్‌శర్మ, వడ్లెగూడెంలో ప్రకాశ్ శర్మ, కూనూరులో మధుశర్మ, సదాశివుడు, ఓబులాపూర్‌లో రాజ్‌కుమార్‌శర్మ పంచంగ పఠనాలు చేశారు. ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాలకుర్తి: స్వయంభు సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం, ఓంకారేశ్వరస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణాన్ని ఆలయ అర్చకులు గంగు రఘుశర్మ, మత్తగజం నాగరాజు, దేవగిరి లక్ష్మన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజలకు రాశుల వివరాలను ఆలయ అర్చకుడు వివరించారు. ఓంకారేశ్వరస్వామి ఆలయంలో అర్చకుడు రఘుశర్మను ఆర్యవైశ్య సంఘం నాయకులు సన్మానించారు.

స్టేషన్ ఘన్‌పూర్: స్థానిక తిరుమలనాథస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు శేషాచార్యులు, రామానుజాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం గోళి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాంగ శ్రవణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమ రాశి ఫలాలను అడిగి తెలుసుకున్నారు. యాద శ్రీనివాస్, సరాబు ఆంజనేయులు, తెల్లాకుల రామకృష్ణ, గన్ను శ్రీనివాస్, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, నగేశ్, కొలిపాక సతీష్, చిలువేరు సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తరిగొప్పుల: మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో ఉగాది పండుగ ఘనంగా నిర్వహించారు. పూజారులు సోమయ్య శర్మ, సతీష్‌శర్మ, పరమేశ్‌తో పంచాంగం చదివి వినిపించారు. ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, దామెర ప్రభుదాస్, చిలువేరు సంపత్, పాండ్యాల రాజు, సుంకరి యాదగిరి, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మెర్గోజ్ సుధాకరాచారి పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్ : తిరుమలనాథ స్వామి ఆలయంలో ఉగాది వేడుకలు


తరిగొప్పుల మండల కేంద్రంలో ఉగాది వేడుకల్లో పాల్గొన్న భక్తులు

రఘునాథపల్లి మండల కేంద్రంలో పంచాంగం చెప్పించుకుంటున్న గ్రామస్తులు

నర్మెట: హన్మంతాపూర్‌లో పంచాంగ శ్రవణం వింటున్న ప్రజలు

లింగాలఘనపురంలో పంచాంగ పఠనం చేస్తున్న పూజారి ఉమానాథశర్మ

దేవరుప్పుల: ఎమ్మెల్యేకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

జఫర్‌గఢ్‌లో పంచాంగ పఠనం చేస్తున్న శశిధర్‌శర్మ

పాలకుర్తి:: సోమేశ్వర ఆలయంలో పంచాంగ పఠనం చేస్తున్న అర్చకులు

'బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుంటాం'

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 9 : బీఆర్ఎస్ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ ఆధ్వర్యంలో కోమటిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు బోయిని కుమార్, మాజీ సర్పంచ్ గూడెల్లి అశోక్, పార్టీ నాయకులు మంగళవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని, అండగా ఉన్న ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు. వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుంటామన్నారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ చందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ బోయిని ఆంజనేయులు, లక్ష్మీనర్సింహ, పరశురాములు, మార్గం మల్లేశం, నర్సింహులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కోమటిగూడెం నాయకులు

శ్రీరామ నవమి వేడుకలకు అంకురార్పణ

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

శ్రీరామనవమి ఉత్సవాల అంకురార్పణలో పాల్గొన్న ఎమ్మెల్యే 'పల్లా'

జనగామ, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ) : జనగామ పట్టణంలోని 27వ వార్డులో పాత బీటు బజార్‌లోని శ్రీరామనవమి పందిరి వద్ద 70 ఏళ్లుగా జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ సీతారామ చంద్రస్వామి, లక్ష్మణస్వామి, ఆంజనేయ స్వామి మంటప ప్రవేశంతో అంకురార్పణ తంతు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విఘ్నేశ్వర పూజ స్వస్తి వాచనం, అఖండ దీపారాధన, రక్షాబంధనం, అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య, చాంబర్ గౌరవ అధ్యక్షుడు పజ్జూరి గోపయ్య, స్థానిక కౌన్సిలర్ హరిశ్చంద్రగుప్తా, కౌన్సిలర్లు సురేష్‌రెడ్డి, దయాకర్, శ్రీజ రాంమనోహర్, బీఆర్ఎస్ నాయకులు తిప్పారపు విజయ్, ప్రవీణ్, పట్టణ యూత్ అధ్యక్షులు సందీప్, మండల యూత్ అధ్యక్షుడు సతీశ్ పాల్గొన్నారు.

హనుమాన్ భక్త మండలికి మైక్ సెట్ బహూకరిస్తున్న గట్టు మనోహర్

అభయాంజనేయ ఆలయానికి మైక్ సెట్ బహూకరణ

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 9 : డివిజన్ కేంద్రంలోని అభయాంజనేయస్వామి ఆలయానికి అన్నదమ్ములు గట్టు మనోహర్, గట్టు శ్రీనివాస్ తమ తండ్రి గట్టు దశరథం జ్ఞాపకార్థం మంగళవారం మైక్‌సెట్ బహూకరించారు. స్థానిక రిజర్వాయర్ కట్టపై ఉన్న స్వయంభూ అభయాంజనేయస్వామి ఆలయానికి రూ.25వేల విలువైన మైక్‌సెట్‌ను అందించారు. కార్యక్రమంలో గట్టు రైని, గట్టు రుచిరా, హిమాన్షు, శ్రీహన్షు, హనుమాన్ భక్త మండలి అధ్యక్షుడు గోనెల రాజేందర్, పూజారి కలకోట నరేశ్, ఎంపీటీసీ సింగపురం దయాకర్, గట్టు కిరణ్, గట్టు శరత్, కుంభం రాజు, నీల సాంబరాజు, కుంభం సుధాకర్, గోనెల ప్రశాంత్, నీల శంకర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ఓటు హక్కు నమోదు యువత బాధ్యత

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ) : ఓటు హక్కు ప్రాధాన్యాన్ని యువత బాధ్యతగా గుర్తించి నమోదు చేసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అత్యధిక ఓటింగ్ నమోదుకు యువత ముందుకు రావాలన్నారు. భారత ఎన్నికల సంఘం ఓటు నమోదును పెంచాలని, 21ఏళ్లకు ఓటు హక్కు ఉన్న నమోదును గొప్ప ఉద్దేశంతో 18ఏళ్లకే తగ్గించిందని తెలిపారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని, సమాజంలో గుర్తింపునిస్తుందని, ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం అందిస్తుందని తెలిపారు. మున్సిపాలిటీల్లోని వార్డుల్లో సమావేశాలు నిర్వహించామని ఓటు హక్కు నమోదును పెంచేందుకు అధికారులు అందరూ సమన్వయంతో పనిచేస్తున్నారని, ప్రజలు కూడా 18ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేలా కృషి చేయాలన్నారు. ఫ్లెక్సీలతోనూ ర్యాలీలు నిర్వహించామని, బైక్ ర్యాలీలు నిర్వహిస్తామని, మహిళలను ఓటు హక్కు విశిష్టతను తెలిపేందుకు చైతన్య కార్యక్రమాలు రంగోలి వంటివాటితో అవగాహన కల్పిస్తామన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథులతో ప్రచార కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఓటు విశిష్టతను తెలిపేందుకు స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమంగా చేపట్టి కళాశాలలో ఆసక్తి గల యువతను బ్రాండ్ అంబాసిడర్లుగా గుర్తించి విస్తృత ప్రచారం చేపట్టిందన్నారు. గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశాలు ఏర్పాటు చేసి చైతన్య కార్యక్రమాలు చేపట్టామని స్కూళ్లలో చునావ్ పాఠశాల కార్యక్రమాన్ని చేపట్టి అవగాహన కల్పిస్తున్నామని, 5కే రన్ వంటి ర్యాలీలు భారీగా చేపట్టినట్లు వివరించారు.

నిరంతరం స్వీప్ కార్యక్రమాలపై సమీక్షిస్తున్నామని, విభిన్న కార్యక్రమాలు చేపడుతూ ఓటు నమోదుకు కృషి చేస్తున్నామన్నారు. బీఎల్‌వోలతో ఇంటింటి సర్వేలు కూడా చేపడుతున్నామని తెలిపారు. ఓటు నమోదుకు గడువు ఏప్రిల్ 15వ తేదీ వరకే ఉన్నందున ఓటు నమోదుకు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు తమ దరఖాస్తులు (ఫామ్-6)ద్వారా గ్రామస్థాయిలో బీఎల్‌వోలకు, మండల స్థాయిలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఏఈఆర్‌వో), తహసీల్దార్లకు దరఖాస్తులు అందించి అత్యధిక ఓటు నమోదుకు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషా సూచించారు.

ముస్లింలకు నిత్యావసర సరుకులను అందజేస్తున్న మహమ్మద్ యాకూబ్ పాషా

ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ

జనగామ, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ) : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మంగళవారం హంసాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మహమ్మద్ యాకూబ్‌పాషా ఆధ్వర్యంలో దాతల సహకారంతో జనగామ, మద్దూరు, స్టేషన్‌ఘన్‌పూర్ మండలాల్లోని పలు గ్రామాల మజీద్ ఇమామ్‌లు, పేదకు టుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో మారుమూల గ్రామాల మజీద్‌లలో సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇమామ్‌లు, వారి కుటుంబాలు సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఏటా మాదిరిగానే ఈసారి కూడా నిత్యావసర సరుకులు అం దించినట్లు తెలిపారు. మజీద్ ఇమామ్‌లు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయం వద్ద పట్నం వేసి పూజలు చేస్తున్న శాలివాహనులు

ఎల్లమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు

బచ్చన్నపేట, ఏప్రిల్ 9 : మండలంలోని బండనాగారంలో శాలివాహన సంఘం నిర్మించిన ఎల్లమ్మ ఆలయంలో ఉగాది పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కులస్తులందరూ డప్పుచప్పుళ్లతో ఆలయానికి చేరుకుని గుడి ముందు పట్నం వేసి ఉగాది పచ్చడి తయారు చేశారు. అమ్మవారిని దర్శించుకుని పచ్చడి సేవించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు, నరేశ్, నిడిగొండ స త్తయ్య, పరశురాములు, భాస్కర్, శ్రీనివాస్, నర్సయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

జడకొప్పులాటకు బట్టలను పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ భార్య గీతారెడ్డి

నర్మెటలో జడకొప్పులాట ఆడుతున్న గ్రామస్తులు

నర్మెటలో జడకొప్పుల ఆట

నర్మెట, ఏప్రిల్ 9 : మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయం వద్ద మంగళవారం జడకొప్పుల ఆటను ఆడారు. ఒక కర్రకు రంధ్రాలు చేసి, దానికి తాళ్లు కట్టి కిందకు వేలాడదీశారు. ఆటపాటలతో జడ మాదిరిగా అల్లిన తర్వాత దాన్ని యథావిధిగా విడిపిస్తారు. ఈ ఆట సుమారు 60ఏళ్లుగా ఆడుతున్నారు. ఉగాది పండుగ సందర్భంగా ఏటా ఈ ఆట ఆడడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఆట ఆడేవారికి మాజీ సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి సతీమణి గీతారెడ్డి రూ.5వేల విలువైన బట్టలను అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా కొండలమ్మ జాతర

కొండలమ్మ ఆలయం వద్ద భక్తుల సందడి

గార్ల , ఏప్రిల్ 9: పినిరెడ్డి గూడెంలో కొండలమ్మ తల్లి జాతర మంగళవారం ఘనంగా జరిగింది. గార్ల, బయ్యారం, డోర్నకల్ మండలాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కాకతీయుల కాలంలో నిర్మించిన కొండలమ్మ తల్లి ఆలయంలో ప్రతి ఏడాది ఉగాది రోజున జాతర నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ రెడ్డి, మల్లేశ్ రెడ్డి, వెంకటరెడ్డి, భిక్షపతి, ఆనంద్ పాల్గొన్నారు.